## ప్రజల గుండెల్లో తిరుగులేని లేత వైఎస్ఆర్ - వైసిపి ఇన్‌చార్జ్ మగ్బుల్ అహ్మద్

కదిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త .ప్రజల గుండెల్లో తిరుగులేని నేతగా గుర్తింపు పొందిన వ్యక్తి వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి అని వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మగ్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను కదిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మగ్బుల్ అహ్మద్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్ఆర్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానాయకుడు అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమర్ నాథ్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, ఫైజుల్లాఖాన్, ప్రణీత్‌కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మగ్బుల్

## .డిగ్రీ కళాశాలలో నూతన పోకడాలపై జాతీయ స్థాయి సదస్సు

కదిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ పరిధిలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్రక రసాయ శాస్త్రంలో నూతన పోకడాలు, అణుశక్తి విభాగంలో ఉన్న అవకా శాలు అనే అంశంపై సోమవారం జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సునీత స్వాగత ఉపన్యాసం చేశారు. వర్షం ప్రాముఖ్యత గురించి ఆమె తెలియజేశారు. కన్వీనర్ డాక్టర్ ఈవి సుబ్బారెడ్డి, వర్క్‌షాపు ఉద్దేశాలను వివరించారు. ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ రీసెర్చ్ కల్పకం తమిళనాడుకు చెందిన ప్రొ.సిబిఎస్ బ్రహ్మానందరావు, ప్రొ. రామనాథన్, డా.శ్రీరామమూర్తి, డా.పిచ్చయ్య, ఉపన్యాస వక్తలుగా విచ్చేసి వివిధ అంశాలపై ప్రత్యక్షంగా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు అటామిక్ ఎనర్జి విభాగంలో ఉన్నటువంటి ఉపాధి అవకాశాలను క్షుణ్ణంగా వివరించారు. జాతీయ సదస్సులో స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులతోపాటు బ్లూమూన్, స్పేస్, ఎస్ఎన్‌జెఎల్, ప్రైవేట్ డిగ్రీ క ళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల రసాయన విభాగం అధిపతి గురు ప్రతాప్‌రెడ్డి, వెంకటరమణ, హనుమంతరావు, దశరథరామయ్యలు పాల్గొన్నారు.



జాతీయ సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కదిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సోమవారం పట్టణంలోని స్థానిక ఎన్జీఓ హోంలో జనసేన పార్టీ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాదవ గురుకులంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఎమ్మెల్యే చేతులు మీదుగా మొక్కలు నాటారు. అలాగే బ్లూమూన్ శివశంకర్ ఆధ్వర్యంలో జీమాన్ సర్కిల్‌లో అన్నదాన ఏర్పాటుతోపాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జనసేన అధినేత ఉప ముఖ్య మం త్రి పవన్ కళ్యాణ్ అధికారంలో ఉంటూ మొట్టమొదటి జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ మరెన్నో జన్మదిన వేడుకలు నిర్వహించారని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు, వీర మహిళలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

గాండ్లపెంట , సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

గాండ్లపెంట మండలంలో వైఎస్ ఆర్‌వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కదిరి వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జ్ బిఎస్ మక్బుల్ అహ్మద్ ఆధ్వర్యంలో రాజన్నకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు అత్తర్ చాంద్ బాషా, రాష్ట్ర సిఇసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, కదిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి మాజీ సమన్వయ కర్త కంకర ఇస్మాయిల్, గాండ్లపెంట మండలం వైఎస్ఆర్‌సిపి కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డికి నివాళులు అర్పించారు.



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్ఆర్‌సిపి నేతలు

## ఘనంగా స్వర్గీయ వై.యస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

తలుపుల, సెప్టెంబర్02, ప్రభాతవార్తః

మండలకేంద్రంలోని బస్టాండు సమీపంలో ఉన్న స్వర్గీయ వై.యస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి 15వ వర్ధంతి వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దివంగత మహానేత రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజల గుండెల్లో గూడు కట్టుకొన్న మహానేత అని కొనియాడారు. పేద ప్రజల కోసం వైయస్సార్ ఆరోగ్యశ్రీ,108ను తీసు కొచ్చి ఆరోగ్యాలకు భరోసా కల్పించిన వ్యక్తి మన రాజశేఖర్‌రెడ్డ న్నారు. ప్రజల కోసం, ప్రగతి కోసం జనం గుండెల్లో నిలిచిన మహనీయు డన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మహమ్మద్ రఫినాయక్, మాజీ సర్పంచ్ ఫయాజ్‌అహమ్మద్, వుత్తారెడ్డి, చెన్నక్రిష్ణారెడ్డి, యరమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైసిపి నాయకులు

### యుద్ధ ప్రాతిపదికన హంద్రీనీవా కాలువల ద్వారా నీరందించాలి ః-వైయస్,రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ర్యాడ్స్ సంస్థ చైర్మన్ మదన్‌మోహన్‌రెడ్డి

తలుపుల, సెప్టెంబర్ 02, ప్రభాతవార్తః

వైయస్,రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ర్యాడ్స్ సంస్థ చైర్మన్ బండ్లపల్లి మదన్‌మోహన్‌రెడ్డి మాట్లా డుతూ రైతుల గుండెల్లో చరిస్థాయిగా నిలిచి పోయినటువంటి మహానుబా వుడు, ఆపద్బాంధవుడయినటువంటి వైయస్, రాజశేఖర్‌రెడ్డిని స్మరించుకోవడం ఎంతో అవసరం. మొట్టమొదటగా ముఖ్యమంత్రిగా రైతుల సమస్యలను ఆలోచించి పరిష్కరించే దిశగా ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, వడ్డీలేని రుణాలు, ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమాలను ప్రారంభించిన మహానుబావుడు డా! వైయస్, రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈరోజు రాయలసీమ కరువు కాటకాలకు ప్రసిద్దిగాంచిన మన రాయలసీమ దేశం లోనూ అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతం. నేడు వర్షాలు లేక పశు గ్రాసం చిక్కక పశువులు అగోరిస్తున్నాయి. మన ప్రాంతానికి జీవనాడ యినటువంటి హంద్రీనీవా కాలవలు ఖాళీగా ఉన్నాయి, పైన కరుస్తున్న వర్షాలకు కృష్ణా, శ్రీశైలం, తుంగభద్ర, నాగార్జునసాగర్ వంటివి నిండి వేల టియమ్‌సీల నీరు వృదాగా సముద్రంలో కలిసిపోతున్నాయి. వృదాగా పోతు న్న నీటిని హంద్రీనీవా కాలువలకు వదిలి రయలసీమ రైతులను ఆదుకో వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొ ని హంద్రీనీవా కాలువల ద్వారా చెర్లువులను నింపి రైతులను ఆదుకోవాలన్నారు.

## లార్వాపై సర్వే చేసిన డాక్టర్ కల్పనారెడ్డి

నల్లచెరువు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బాలేపల్లి తండా, నల్లచెరువు హరిజనవాడ, యోగివేమన వీధి వంటి పలు గ్రామాలలో సోమవారం సీజన్‌పై వచ్చు వాధుల పట్ల డాక్టర్ కల్పనారెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కల్పనారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిని సందరిశంచి లార్వాపై రీసర్చ్ చేయడం చేసి లార్వాని గుర్తించామన్నారు. లార్వా ఉన్న కంటైనర్‌లను

## ఇడుపులపాయలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి

నల్లచెరువు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:

మండలానికి చెందిన మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి, దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకల సందర్భంగా ఇడుపులపాయకు వెళ్ళీ వైఎస్ రాజశేఖరెడ్డి సమాధికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రత్యేక ప్రార్థనకలు నిర్వహించడం జరిగింది.



రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ సర్పంచ్

## శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి వారి శాశ్విత హుండీ లెక్కింపు

నల్లచెరువు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:

మండల పరిధిలోని శ్రీపాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయం నందు సోమవారం ఆలయ ఈఓ సి. రవీంద్రరాజు, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారి శాశ్విత హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. 01-07-2024 నుండి 02-09-2024 వరకు శాశ్విత హుండీలో భక్తులు వేసిన కానుకలు, ముడుపులు స్వామివారికి సమర్పించిన మొత్తం రూ. 6,51,226 రూపాయలు వచ్చిందని ఆలయ ఈఓ సి. రవీంద్రరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ కార్యాలయం పుట్టిపర్తి సీనియర్ అసిస్టెంట్ డి.రమేష్, ఆలయ అర్చకులు ఆంజనేయదాసు, నాగరాజు, సంజీవు, రెడ్డెప్ప, భక్తులు పాల్గొన్నారు.



హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్న ఆలయ ఈఓ, ఆలయ కమిటీ సభ్యులు,

## ఘనంగా దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

తనకల్లు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి, దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మండల వైసిపి నాయకులు, కార్య కర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అత్యంత ప్రజాధరణగల నాయకుడనీ కొనియాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రానికి సేవలందించిన నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, బైకు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస నాయుడు, మబ్బు అశోకవర్ధన్‌రెడ్డి, భక్తవత్సల రెడ్డి, సంజీవరెడ్డి, నీలకంఠరెడ్డి, హేమ శేఖర్‌రెడ్డి, చిదానందరెడ్డి, రామ్‌దేశాయిరెడ్డి, సర్పంచ్ సరస్వతి, కిష్టప్ప, పోలం సిద్దారెడ్డి, మైనార్టీ నాయకులు బావా ఫక్రుద్దీన్, శ్రీరాములు, మాజీ సర్పంచ్ శంకర్, తబ్రేజ్, గౌస్‌పీర్, కొండా సుధాకర్, మండల్లి శీనా, నక్కల శివకుమార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు

## దివంగత నేత వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

నంబులపూలకుంట, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పెదబల్లి రోడ్డులో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైసిపి మండల కన్వీనర్ రంగారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా రూపాయి వైద్యం, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, హంద్రినీవా, గాలేరు నగరి కాలువలు త్రవ్వించడం, 108 అంబులెన్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రైతు బాంధవుడు, పేదల ఆరోగ్య దాత వైఎస్ఆర్ 15వ వర్ధంతి వేడుకలు

నల్లచెరువు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా వైసిపి సీనియర్ నాయకులు దశ రథ రామయ్యానా యుడు మాట్లా డు తూ బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, రైతు బాంధవుడు, పేదల పాలిట ఆరోగ్య దాత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో సుమారు 31600 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రైతుల, మహి ళల సమస్యలు వింటూ అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన మొట్టమొదటి ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డినే అన్నారు. ఆరోగ్యశ్రీ, 104, 108 సేవలు ప్రవేశపెట్టారనీ, చెరువులకు నీళ్ళు నింపే కార్యక్రమం ద్వారా నీళ్ళు అందించి రైతుల కళ్లల్లో ఆనంద భాష్పాలు నింపారన్నారు. అదే అడుగు జాడల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా సంక్షేమ పథకాలు పూర్తి చేశారన్నారు. ఆయన లేని లోటు చాలా బాధకరమని ఇలాంటి నాయకుడు మళ్ళీ పుట్టి ప్రజలకు మేలు చేయాలని కొనియా డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ, కల్లిపల్లి శ్రీనివాసు లు, శ్రీధర్‌రెడ్డి, ముస్తఫా, ఎస్‌పి మౌలాలీ, వాల్మీకి అంజి, పసుపులేటి హ రి, వెంకటరమణ, హనుమంతరెడ్డి, రమణారెడ్డి, దొడ్డెప్ప, బాలకృష్ణ నాయ క్, ఎల్లారెడ్డి, నవాజ్, బాబురెడ్డి, సుభహాన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మండల వైసిపి నాయకులు

## తహసిల్దార్ కార్డులు పరిశీలన

తనకల్లు, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మర్రెడ్డిపల్లి గ్రామంలో విఆర్ఏ వెంకటప్ప తమ్ముడు కిష్టప్ప, గంగులమ్మల భూమిని విఆర్ఏ వెంకటప్ప ఆక్రమించు కున్నాడనీ తహసిల్దార్ ఇరువర్గాలను పిలిపించి రికార్డులను పరిశీలించడం జరిగింది. వెంకటప్ప వద్ద ఉన్న రికార్డులను తీసుకురావాలని వాటిని తనిఖీ చేయాలని ఆయనకు తెలిపారు. 1975లో భూ పంపిణీ జరిగిందని, అప్పుడు వేమన్న పేరిట సాలెమ్మ పేరిట కొంత భూమిని ప్రభుత్వం మంజూరు చేసింది, కానీ ఇప్పుడు ఆ భూమి ఎక్కడ ఉందో మాయమైందో తెలియలేదు. అందువలన 1975 రికార్డులను తీసి వాటిని పరిశీలించి తగు న్యాయం చేయాలని ఎస్సి, ఎస్టి కమిటీ సభ్యులు ఆరుద్ర శ్రీనివాసులు, గంగులయ్య తహసిల్దార్‌కు కోరారు. అంతేకాకుండా వేమన్న మర్రెడ్డిపల్లి గ్రామంలో ఎట్టినౌకరుగా ఉద్యోగం చేస్తున్నాడు. ఆయన చనిపోయిన తర్వాత గంగులప్ప పేరిట చేసుకున్నారు. గంగులప్ప నుండి వెంకటప్ప చేసుకున్నాడు. ఈ ఉద్యోగానికి వారసుడు కిష్టప్ప అని వారి సమీప బంధువులు తెలిపారు. వీటిపై అధికారులు దర్యాప్తు చేసి మాకు న్యాయం చేయవలసిందిగా బాధితులు కిష్టప్ప, గంగులమ్మలు తెలిపారు.



రికార్డులు పరిశీలిస్తున్న తహసిల్దార్, ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మానిటింగ్ కమిటీ

---

ఇళ్ళలో నిలవు ఉన్న డ్రమ్ములు పారపోసే విధంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా బాలేపల్లి తండాలో ఐదు రక్త పూతలను స్వీకరించి ఐఆర్ఎస్ సేఫ్‌ను స్ప్రే చేయించారు. పలు గ్రామాలలో ఇంటిలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలనీ, కాలనీలో సాయంత్రం వేపాకు పొగ వేసుకోవాలని, గ్రామ ప్రజలు దోమతెరలను తప్పనిసరిగా కట్టుకోవాలనీ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్‌లు సుధాకర్, నారాయణ, ఆశ వర్కర్లు, పెద్దలు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలలో పౌష్టికాహార మాసోత్సవాలు

యాడికి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని వేములపాడు గ్రామ సమీపంలోని కస్తూరిబా ప్రభుత్వ బాలికల పాఠశాలలో సోమవారం పౌష్టికాహార మాసోత్స వాలను నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరశుభ్రత, పౌష్టికాహారం, రక్తహీనత గురించి వివరించారు. విద్యార్థులకు వైద్య సిబ్బంది రక్త పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ షాజిదా, సూపర్‌వైజర్ విజయకుమారి, ఏపిఎం చంద్రశేఖర్, పాఠశాల ఎస్ఓ నిర్మల, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## యల్లనూరు ఘనంగా డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

యల్లనూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలో సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్య ంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరిని పంపిణీ చేశారు. క్లీన్ ఆంధ్ర, గ్రీన్ ఆంధ్ర కార్యక్ర మంలో భాగంగా సచివాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, చిన్న, శ్రీరాములు, శివమోహన్, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జనసేన నాయకులు

### వైఎస్ఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించిన వైకాపా నాయకులు

యాడికి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శాంతినగర్‌లో వున్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైకాపా మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి మాట్లాడు తూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మృతి చెంది 15 సంవత్సరాలు అవుతున్నా ఇంకా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు గుర్తిండి పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, వైస్ ఎంపిపి చెన్నప్ప, జెసి నారాయణరెడ్డి, ఎంపిటిసిలు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, ఆవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, పామిశెట్టి నాగరాజు, కొమ్మ ప్రసాద్‌రెడ్డి, వార్డు మెంబర్లు మేకల రామచంద్ర, బాలపెద్దయ్య, పరమేశ్వర్‌రెడ్డి, దాసరి శ్రీధర్, ఉమ్మడి రామాంజులరెడ్డి, చందన వెంకటరామిరెడ్డి, ఎస్‌సి సెల్ కన్వీనర్ పందు శ్రీరాములు, కోట చౌదరి, ఉప్పలపాడు బాలగంగయ్య, గుర్రాల కంబగిరి, రాముడు, శివయ్య, కిట్ట, శివ, రామేశ్వర్‌రెడ్డి, చిట్టెంరెడ్డి బాలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## వైఎస్ఆర్ ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారు -జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి

యల్లనూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులతో ప్రజల మదిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్క రించుకుని సోమవారం మండల కేంద్రలంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి మాట్లా డుతూ పేద ప్రజల గుండెల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయ కుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ పేదల అభ్యు న్నతి కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంట్, ఇలా అనేక పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయా రన్నారు. ఆరో గ్యశ్రీ పథకంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహా న్‌రెడ్డి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హరిచంద్రారెడ్డి, దొడ్లో చిన్నఓ బులే సు, ప్రభాకర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, జాఫర్, మూర్తి, హాజీవలి బాష, తదిత రులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## గురుకుల పాఠశాలలో పౌష్టికాహార మాసోత్సవాలు

యల్లనూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో సోమవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజమణి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసో త్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల చిన్నారుల్లో ఎగుదుగల లోపం, బరువు లేకపోవడం వంటి సమస్యలు ఉత్పన్న మవుతా యన్నారు. పౌష్టికాహారాన్ని ఏమాత్రం అశ్రద్ధ చేయరాదన్నారు. అంగన్ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందచేయడం జరుగుతోందన్నారు. అనంతరం పాఠశాలలోని 14 నుండి 18 సంవత్సరాలలోపు బాలికలకు రక్తహీనత శిబిరం నిర్వహించారు. ఈ మాసోత్సవాలు ఈ నెల 30వతేదీ వరకు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం ప్రమీల, ఎస్ఓ శ్రీలక్ష్మి, అంగన్‌వాడిటీచర్లు జరీనా, శివకామిని, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## శ్రీసాలగ్రామ ఆంజనేయస్వామికి తేనాభిషేకం

తాడిపత్రిరూరల్, సెప్టెబర్ 2 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది అవతలి ఒడ్డున వెలసిన శ్రీసాలగ్రామ ఆంజనేయస్వామికి సోమవారం తేనాభిషేకం నిర్వహించారు. శ్రావణ మాసం అమావాస్యను పురస్కరిచుకుని ఆంజనేయస్వామికి అభిషేకాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరణ, ఆకుపూజలు, వడమాల సేవలు నిర్వహించారు. అనంతరం మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, తదితర కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొ న్నారు.



శ్రీఆంజనేయస్వామిని అలంకరించిన దృశ్యం

## రాయలసీమ బలిజ సంఘం ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం అ్యక్షులు టి.శంకరయ్య మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ పార్టీకి ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్నారన్నారు.



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బలిజ సంఘం నాయకులు

## ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

పుట్లూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం పర్యావరణ కాపాడాలని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఎంపిడిఓ

పుట్లూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

జుపభుత్వం ఆందిస్తున్న ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో జిల్లాలో పుట్లూరు మండలం ప్రథమస్థానంలో నిలిచేందుకు కృషి చేసిన ఎంపిడిఓ యోగానందరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పెన్షన్ల పంపిణీలో సహకరించిన సచివాలయం ఉద్యోగులు, సిబ్బందికి ఎంపిడిఓ ధన్యవాదాలు తెలియచేశారు. ప్రతి నెలా పెన్షన్ల పంపిణీలో మన మండలం మొదటి స్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## శ్రీబుగ్గరామలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

శ్రావణమాసం అమావాస్యను పురస్కరించుకుని తాడిపత్రి పట్టణ సమీపం లోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామికి సోమవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పరమే శ్వరునికి పంచామృ తాభిషే కాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూల మాలలతో ప్రత్యేక ంగా అలంకరిం చారు. అదేవిధంగా శ్రీరాజరా జేశ్వరిదేవి అమ్మవా రిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామ కృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతా రామ లక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.



శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం

## వ్యాదుల పట్ల అప్రమత్తతగా ఉండాలి - జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కేసికే నాయక్

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : కాలనుగుణంగా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల అప్రమత్తతగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చిన్న కుళ్లాయప్ప నాయక్ ప్రజలకు తెలియచేశారు. మండలంలోని దిగువపల్లి, కుసమవారిపల్లి గ్రామాలలో సోమవారం నిర్వహించిన ఫీవర్ సర్వే, వైద్య శిబిరాలను ఆయన సమీక్షించారు. వైద్యశిబిరానికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడుతూ కాలనుగుణంగా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు, డయేరియా ఇతర వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలన్నారు. దోమల వ్యాప్తి చెందకుండా ఇళ్లలో సాయంకాలం వేపాకు పొగ వేసుకోవాలన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన 64 మంది రోగులను పరీక్షించి వారికి మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ కమల్‌రోహిత్, జిల్లా కేంద్ర ప్రతినిధులు ఉప మలేరియా అధికారి లక్ష్మీనాయక్, వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారి దేవ్లానాయక్, శశిధర్, పంచాయితీ రాజ్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆరోగ్యపర్యవేక్షకులు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మట్టి తరలించకుండా తగిన చర్యలు తీసుకోండి

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఇనగలూరు పంచాయితీ గాజుకుంటపల్లి సమీపంలో ఉన్న వరదరాజుల గుట్ట నుండి మట్టిని తరలిం చకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు, సిపిఐ నాయకులు సోమవారం తహశీల్దార్ రంగనాయకులకు వినతి పత్రం అందచేశారు. జేసిబి, ట్రిప్పర్లతో వరరాజుల గుట్ట నుండి మట్టిని తరలిస్తున్నారన్నారు. గుట్టలోని చెట్లను సైతం పెకలించి వేస్తున్నారని, మట్టి తరలింపుతో ఎంతో ఘన చరిత్ర కల్గిన వరదరాజుల స్వామి గుడికి ముప్ప కలిగే ప్రమాదం పొంచిఉందన్నారు. కనుక తక్షణం మట్టిని తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి, నాయకులు పూల శ్రీనివాసులు, శివకుమార్‌తో పాటు గ్రామప్రజలు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

## వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి - డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు

తాడిపత్రిఅర్బన్, సెప్టెబర్ 2 ప్రభాతవార్త

వి నా య ం క చ వి తి పర్వదినాన్ని పుర స్కరించుకుని వినాయకుని విగ్రహాల ఏర్పాటుకు పోలీసులు అనుమతి తప్పనిసరి తీసుకోవాలని డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు పేర్కొన్నారు. పట్టణ పోలీస స్టేషన్‌లో సోమవా రం వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ మండపాల వద్ద గొడవలు గాని, రాత్రి వేళల్లో బైకు ర్యాలీలు, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. వినాయకుని విగ్రహాల వద్ద ఖచ్చితంగా నిర్వాహకులు వుండాలన్నారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేయదలచిన వారు 7995095800 ద్వారా అనుమతి పొందవచ్చని డిఎస్‌పి తెలిపారు.



అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు

## వేడుకలకు హాజరైన బాణా నాగేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సినీ పరిశ్రమలోకి వచ్చి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రం హైటెక్ సిటీలోని నవోటల్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వేడుకలకు బిఎన్ రెడ్డి ఫిలిమ్స్ అధినేత బాణా నాగేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నందమూరి బాలకృష్ణకు పుష్పగుచ్చం అందచేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం బాణా నాగేశ్వర్‌రెడ్డి మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బోయపాటి శ్రీను, కర్ణాటక సినీ హీరోలు శివరాజ్‌కుమార్, ఉపేంద్రతో పాటు పలువురు డైరెక్టర్లను కలిసి వారిని ఆప్యాయంగా పలుకరించారు.

---

ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సేవలను ప్రజలు గుర్తించారన్నారు. భవిష్యత్తులో ప్రజలకు కావాల్సిన ప్రతి అవసరాన్ని వారు గుర్తించి తీరుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాయలసీమ బలిజ మహా సంఘం నాయకులు, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## భావితరాలకు భరోసా జనసేనాని

### -ఘనంగా డిప్యూటి సిఎం పుట్టినరోజు వేడుకలు

బత్తలపలిన, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



డిప్యూటి సిఎం జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేస్తున్న చిలకం మధుసూదన్‌రెడ్డి

రాష్ట్రంలోని భావితరాలకు జనసేనాని, డిప్యూటి సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ భరోసాగా నిలుస్తారని జనసేన ధర్మవరం ఇంచార్జ్ చిలకం మధుసూదన్‌రెడ్డ అన్నారు. సోమవారం డిప్యూటి సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని బత్తలపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో ఆయన జనసైనికులతో కలసి మొక్కలు నాటారు. డిప్యూటి సిఎం పుట్టిన రోజు సందర్భంగా బత్తలపల్లిలో కేక్ కట్ చేసి జనసైనికులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు సేవా గుణాన్ని అలవరచుకోవాలని, విపత్కర పరిస్థితులలో ఆదుకోవడానికి, రక్తదానం చేయడం లాంటి విషయాలలో ముందుండాలన్నారు. ప్రకృతిలో మొక్కలు అంతరించిపోతున్నాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడం చేయాలన్నారు. జనసేన మండల కన్వీనర్ పూలరవి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో రాజారెడ్డి, బెస్త శ్రీనివాసులు, ధర్మవరం పట్టణ జనసేన అధ్యక్షులు అడ్డగిరి శేషు, జనసేన నాయకులు ప్రకాష్‌రెడ్డి, బిజెపి నాయకులు కావేటి మల్లికార్జున, పూలండి వెంకటస్వామి, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బాలికల ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న చిలకం మధుసూదన్‌రెడ్డి

## ఘనంగా వైఎస్ఆర్ వర్దంతి వేడుకలు

కనగానపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

మండల కేంద్రంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్దంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వృద్దులకు, పిల్లలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులకు ప్రజలకు ఎన్నో పథకాలు అందించారని అందులో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, జలయజ్ఞం లాంటి అనేక పథకాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని ఆయన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ వలగొండ భాస్కర్; జడ్పిటిసి మారుతి ప్రసాద్, ఎంపిటిసి కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ దాదాఖలందర్, మాజీ సర్పంచు చిన్నపెద్దిరెడ్డి నాయకులు కోనాపురం మాజీ డీలర్ గవ్వల మల్లికార్జున, ప్రభాకర్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

సోమందేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



మొక్కలు నాటుతున్న నాయకులు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం గనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో జనసైనికులు, మండల జనసేన కన్వీనర్ జబీవుల్లా, సుమిత్ర గంగాధర్ రాయల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పెద్దమ్మ గుడి ముందు ఉన్న డివైడర్లపై మొక్కలను నాటారు. జనసైనికుడు, వీర మహిళ అయిన సుమిత్ర గంగాధర్ దంపతుల ఆధ్వర్యంలో మెగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విలేకరులతో నీరుగంటి చంద్రా మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ అంటే ఓ ప్రభంజనం అని, అలాంటి నాయకుడు అందరికి ఆదర్శం అన్నారు. జబీవుల్లా మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం ఆదేశాలతో రాష్ట్రం పచ్చగా ఉండాలనే ఉద్దేశ్యంతో మొక్కలు నాటాం అన్నారు. సుమిత్ర గంగాధర్ మాట్లాడుతూ.. డొక్క సీతమ్మ స్పూర్తితో పేదవారికి ఈ రోజు అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా టౌన్ కన్వీనర్ సూరి, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ కుమార్, మహేష్, కొల్లప్ప, మహబూబ్‌బాషా, కాశీం, శ్రీనివాసరెడ్డి, నరసింహమూర్తి, రవి, మారుతి, రామాంజినేయులు, చాలకూరు రాజు, వెంకటేష్, ఫకృద్దీన్, బాబాజాన్, తేదేపా మద్దిలేటి, మోహన్ పాల్గొన్నారు.

## మరపురాని మహానేత వైఎస్ఆర్

సోమందేపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, గంగాధర్, వెంకటేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్దంతి సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో గల వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలకు ఆధ్యుడు వైఎస్ఆర్ అని ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఎన్నో పేద కుటుంబాలకు వెలుగులో నింపిన మహానేత అని కొనియాడారు.

## బకాయి పడ్డ రైతులు ఓటిఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

### - మేనేజర్ హరికిషోర్

అగళి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

కర్ణాటక బ్యాంకు పరిధిలో వ్యవసాయ రుణాలు తీసుకుని మొండి బకాయిలు పడ్డ రైతులకు కర్ణాటక బ్యాంకు శాఖ ఓటిఎస్ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కర్ణాటక బ్యాంకు మేనేజర్ హరికిషోర్ తెలిపారు. వ్యవసాయ రుణం మీద 65 శాతం కడితే మిగతా రుణం కట్టాల్సిన అవసరం లేదని ఇవి ఎన్‌పిఎ అయిన అకౌంట్ అయిన వారికి మాత్రమే వర్తిస్తుందన్నారు. ఓటిఎస్ కింద డబ్బులు చెల్లిస్తే లోన్ అకౌంట్‌ను క్లోస్ చేస్తామని మేనేజర్ తెలిపారు. మొండి బకాయిలు పద్ద 175 ఖాతాలకుగాను దాదాపు రైతులు మొండి బకాయిల కింద కర్ణాటక బ్యాంకుకు దాదాపు కోటి రూపాయలు చెల్లించాల్సి ఉందని, అక్టోబర్ 30 లోపు ఓటిఎస్ కింద డబ్బులు చెల్లిస్తే పై ఖాతాలను క్లోస్ చేస్తామని మేనేజర్ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ హరికిషోర్ తెలిపారు.

## అట్టహాసంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### - బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు- కేక్ కట్ కటింగ్, మొక్కలునాటి సచివాలయాకు పవన్ చిత్రపటాల అందజేత

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



బూదగవి సూర్యనారాయణస్వామికు ప్రత్యేక పూజల అనంతరం జనసేన నాయకులు

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా అట్టహాసంగా జరుగగా పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ పలు కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా హాజంయ్యారు. పవన్‌కళ్యాణ్ ఆయురారోగ్యాలతో రాజకీయంగా మరెన్నో ఉన్నత శిఖరాలను అదిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సూర్యనారాయణస్వామి ఆలయంలో జనసేన నాయకుడు మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. అనంతరం ఆలయ ఆవరణంలో మోక్కలు నాటి కేక్ కట్‌చేసి రాయంపల్లి గ్రామ సచివాలయంకు రాజేష్ ఆధ్వర్యంలో పవన్‌కళ్యాణ్ చి త్రపటాలను అందించారు. వెలిగొండగ్రామంలో నీలకంఠ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విడపనకల్లు మండలం పెంచలపాడు గ్రామంలో ధనుంజయ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణాసంచా పేల్చి మోక్కలునాటి, గ్రామ సచివాలయానికి పవన్ కళ్యాణ్ చిత్రపటం అందించారు. జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ రాజకీయ, సినీ రంగాల్లో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల అధ్యక్షులు చంద్రశేఖర్, కేశవ, గోపాల్, నాయకులు దేవేంద్ర, రాజేష్, రమేష్, ధనుంజయ, లోకేష్, భీమా, మనికుమార్, మల్లికార్జున, నీలకంఠ, అనీల్, లక్ష్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



మొక్క నాటుతున్న జనసేన నాయకులు

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం వజ్రకరూరు మండల కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల కన్వీనర్ అచ్చనాల కేశవ నేతృత్వంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి టీడీపీ మండల కన్వీనర్ ఎన్.వెంకటేష్ ముఖ్య అతిధిగా హాజరుకాగా స్థానిక పీహచ్‌సీ ఆవరణంలో మోక్కలునాటి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీచేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భూమిపై జీవరాశులు నివశించడానికి చెట్టు ఎంత అవసరమో పవన్‌కళ్యాణ్ అందరికీ తెలియజేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ ఆంజినేయులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాన రోడ్లలో మట్టిదిబ్బల తొలగింపు

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



మట్టిదిబ్బలను తొలగిస్తుండగా పరిశీలిస్తున్న కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

పట్టణంలోని ప్రధాన రోడ్లలో ఇరువైపులా పేరు కుపోయిన మట్టిదిబ్బలను మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తొలగించారు. ఉదయం పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్ పర్యవేక్షణలో గుంతకల్లు రోడ్డులోని కల్లూరు క్రిష్ణమూర్తి లాడ్జి నుండి భారత్ పెట్రోల్ బంకు వరకు, మల్లేశ్వర టాకీస్ నుండి మార్కెట్ యార్డు వరకు రోడ్డుకు ఆరువైపులా పేరుకుపోయిన మట్టి దిబ్బలను, పిచ్చి మోక్కలను జేసీబీతో తొలగించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ పట్టణాన్ని శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యతని దీన్ని ఎవరూ విస్మరించరాదని అన్నారు.

## ఓపీఎస్ తప్ప మరే ఇతర ప్రత్యామ్నాయాన్ని అంగీకరించేది లేదు..!

### - సీపీఎస్, జీపీఎస్, యుపీఎస్‌లకు వ్యతిరేకంగా ఏపీటీఎఫ్ ధర్నా

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్)ను తప్ప మరే ఇతర ప్రత్యామ్నాయాలను అంగీకరించేది లేదని ఏపీటీఎఫ్ నాయకులు స్పష్టం చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో సోమవారం సాయంత్రం సీపీఎస్, జీపీఎస్, యుపీఎస్‌లకు వ్యతిరేకంగా ర్యాలీ, స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి.హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే భాస్కర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు అనేక పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు సీపీఎస్‌ను రూపాలు, పేర్లు మారుస్తున్నారుగాని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడంలేదన్నారు. ప్రభుత్వాలు మారినా ఉద్యోగుల డిమాండ్లను మాత్రం పట్టించుకోవడంలేదని వాపోయారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ నరేష్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.పాండురంగ, బి.సి.ఓబన్న, యం.రామాంజినేయులు, ఎస్.ఇమామ్, బి.నజీర్, టి.నరసింహులు, ముఖ్య కార్యకర్తలు కె.దాదాఖలందర్, ఎ.రాజేష్, కె.నాగేంద్ర, యం.శ్రీనివాసులు, టి.నాగరాజు, సి.మనోహర్, సూర్యప్రకాష్, పూలబాషా, ఎం.మహేష్‌కుమార్, సురేష్, లోకేష్, వీరేష్, టి.వేణు, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ 15వ వర్దంతి వేడుకలు

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని పిఆర్టి సర్కిల్, కొత్తపేట, సాయి నగర్, ఎల్సి కేపురం, సాయిబాబా గుడి ఆర్చ్‌ల వద్ద వైఎస్ ఆర్‌సిపి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 15వ వర్ధంతి వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులుఅర్పించి అనంతరం గుర్రంశ్రీనివాసులు రెడ్డి మాట్లాడు తూ.. పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి, సుస్థిరతర పాలన అందించిన మహానాయకుడు వైఎస్ఆర్ అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందమూరినారాయణరెడ్డి, బాల్‌రెడ్డి, మాసపల్లి సాయికుమార్, మేడాపురం వెంకటేష్, పురుషోత్తంరెడ్డి, కేతా లోకేష్, గుజ్జల శివ, కడప రంగస్వామి, సర్పంచు రంగారెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు బడనపల్లి కేశవరెడ్డి, బాలగోపాల్, చెలిమి పెద్దన్న, కేశగాల కృష్ణ, జింక కంబగిరి, అజంతా కృష్ణ, దేవరకొండ రమేష్, బడన్నపల్లి నరసింహులు, గూండా ఈశ్వరయ్య, కోళ్ల మరం కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మాజీ సీయం వైఎస్సార్ వర్ధంతిలో ఆసక్తికర ఘటన..!

### - వైఎస్సార్ సాక్షిగా మాజీ ఎమ్మెల్యే వర్గీయుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో సోమవారం జరిగిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటు చేసుకొంది. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తనయుడు, యువనేత వై.భీమరెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వర్గీయులు కొందరు వైఎస్సార్‌కు పూలమాలవేసి నివాళులర్పించడం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే మాజీ ఎమ్మెల్యే వర్గీయుల మధ్య అభిప్రాయ బేధాలతో వైఎస్సార్ సాక్షిగా వాగ్వాదం చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే...దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డికు నివాళులర్పించడానికిగాను ఉదయం స్థానిక కవితా హోటల్ సర్కిల్‌లోగల ఆయన విగ్రహంవద్దకు యువనేత వై.భీమరెడ్డి వర్గీయులతోపాటు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వర్గీయులు చేరుకున్నారు. ఈక్రమంలోనే తొలుత యువనేత వై.భీమరెడ్డి విగ్రహం వద్దకు వచ్చి వైఎస్సార్‌కు నివాళులర్పించడానికి వెళుతూ తమవర్గం నాయకులు మరికొందరి కోసం ఎదురుచూస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్గీయులను పలుకరించిన యువనేత రండి మనమంతా ఒకే పార్టీ కలిసి వైఎస్సార్‌కు నివాళులర్పిద్దామని ఆహ్వానించారు. దీంతో యువనేత పిలుపుతో మాజీ ఎమ్మెల్యే వర్గీయులు కొందరు ఆయన వెంట వెళ్లి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ క్రమంలోనే కింద నిల్చోనివున్న మాజీ ఎమ్మెల్యే వర్గీయులు, యువనేత వెంట నడిచిన మరి కొందరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మనం వేరే వర్గం కదా మీరు భీమరెడ్డి వెంట ఆయన పిలిచిన వెంటనే ఎలా వెళతారని ప్రశ్నించగా వీరు ఎదురుతిరిగి అందరం ఒకే పార్టీ వారమే కదా గౌరవంగా పిలిస్తే వెళితే తప్పేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే వర్గీయులు మధ్య అభిప్రాయ బేధాలు పొడచూపడంతో భీమిరెడ్డి వర్గీయులు ఆసక్తికరంగా తిలకించి లోలోన సంతోష పడటం విశేషం.

## జనం గుండెల్లో వైఎస్ఆర్.,.

### ఘనంగా వైఎస్ఆర్ వర్దంతి వేడుకలు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మడకశిర పట్టణంలోని అమరాపురం సర్కిల్‌లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్ఆర్‌సిపి పార్టీ ఇన్‌చార్జ్ ఈరలక్కప్ప వైసీపీ నాయకులు సోమవారం వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొద్ది సేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఈరలక్కప్ప నాయకులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ఓ ప్రభంజనం అన్నారు. నవ్వులో స్వచ్ఛత పిలుపులో ఆత్మీయతలు ఉంటాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ఆనందంగారెడ్డి, జడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ వాల్మీకి డైరెక్టర్ రామకృష్ణ, కౌన్సిలర్లు సుభద్ర, నాగేంద్ర, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు, విక్రమ్ సుధీర్‌రెడ్డి, కోఆప్షన్ నెంబర్ సైఫుల్లా అతావుల్లా, కల్లుమర్రి శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సమస్యలపై సీఎం సానుకూలంగా స్పందించారు

### - టిడిపి మండల నాయకులు గడ్డం నాగభూషణం

కనగానపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



సీఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న మండల టిడిపి నాయకులు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మంగళగిరిలో సోమవారం వడ్డెర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై టిడిపి నాయకులు రాంపురం వడ్డె గడ్డం నాగభూషణం సీఎంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వడ్డెర సమస్యలపై సానుకూలంగా స్పందించారని అలాగే వడ్డెర కులానికి రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వ సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలే పాల్యం వడ్డే వెంకట్, టిడిపి నాయకులు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

అమరాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



రక్తదానం చేస్తున్న దృశ్యం

మండలంలోని గౌడనకుంట గ్రామంలో జనసేనాని, రాష్ట్ర డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ జన్మదిన వేడుకలను సోమవారం గ్రామ పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఆర్.జయరామప్ప, జనసేన పార్టీ నాయకులు నవీన్, మంజునాథ్, మూర్తి, సిద్ధు, హరీష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అదేవిధంగా అమరాపురంలో జనసేన పార్టీ నాయకులు బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. హేమావతి గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుణేహళ్లి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. ఇందులో భాగంగా 40 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి మండల కన్వీరన్ గణేష్, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ఆర్. జయకుమార్, మాజీ సర్పంచు కుమార్‌స్వామి, నింగేగౌడ్, జనసేన పార్టీ నాయకులు జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ మందలపల్లి నాగరాజు, చిరు. మంజు, హేమావతి నాగరాజు, కూచికుంట సురేష్, నవీన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్దంతి వేడుకలు

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రమై చెన్నేకొత్తపల్లిలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని సోమవారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మైలారపు గోవిందరెడ్డి, న్యామద్దల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు కలిసి, స్థానిక ప్రధాన కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహం ముందు వైసిపి జెండాను ఎగురవేశారు. అనంతరం నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల మీద ప్రజల సంక్షేమం కోసం ఎంతగానో పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి వర్దంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటి సిఎం పవన్ జన్మదిన వేడుకలు

గుత్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



జనసేన నేతలు కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పట్టణంలో సోమవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన, చిరంజీవి అభిమాన సంఘం, బలిజసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌సర్కిల్‌లోని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ వాసగిరి మణికంఠ పార్టీ పాతాకావిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. అనంతరం మోడల్‌స్కూల్ ఆవరణలో కమీషనర్ జబ్బార్‌మీయాతో కలిసి మొక్కలు నాటి క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన కన్వీనర్లు పాటిల్ సురేష్‌రాయల్, చిన్నవెంకటేష్, బోయగడ్డ బ్రహ్మయ్య, బలిజ సంఘం అధ్యక్షులు బండి సత్య, కందుల హేమలత, శ్రీకరం రవి, హరి, ఆర్యన్, వెంకటపతినాయుడు, గోరంట్ల నాగయ్య, ఓబులేసు, చిరంజీవి అభిమాన సంఘం నాయకులు అశ్వనాగప్ప, ధనుంజయ, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, రాజా, హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత భార్య మృతి పట్ల ఎమ్మెల్యే జయరాం, మాజీ ఎమ్మెల్యే ఘన నివాళులు

గుత్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి చెరువు తాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు కేశవనాయుడు భార్య మృతి పట్ల సోమవారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల వారు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరభద్రయ్య, అబ్దుల్‌జిలాన్, భాస్కరస్వామి, శ్రీనివాసయాదవ్, రవిశంకర్‌గౌడ్, రాము, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ వైఎస్ఆర్ వర్దంతి వేడుకలు

అమరాపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం.వాగేష్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజశేఖర్‌రెడ్డి అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఈరన్న, జెడ్‌పిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపిటిసిలు ధనుంజయ, నాగభూషణ్, మద్దనకుంట హనుమంతరాయ, జయరాం, కెంచప్ప, వైకాపా సీనియర్ నాయకులు ప్రసాద్, నారాయణ, ఆటో తిప్పయ్య, జోగేంద్ర, జెకె మూర్తి, శివ, దివాకర్, వెంకటరమణప్ప, అన్వర్, ఇషాక్, గాలిదానిగౌడ్, వీరక్యాతరాయప్ప, విటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### - ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి

ధర్మవరం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి

పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరువుకోవాలని ఆర్డిఓ వెంకట శివరామిరెడ ఇడ, డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని షిర్డిసాయి బాబా కళ్యాణ మండపంలోని వినాయక ఉత్సవ కమిటీల సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి తహశీల్దారు నటరాజ్, ఫైర్ అధికారి రాజు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొని, వినాయక ఉత్సవ విగ్రహ ఏర్పాట్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. అనంతరం డిఎస్పీ, ఆర్డిఓ మాట్లాడుతూ.. సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, సులభతరం చేయడానికి ప్రత్యేక పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. గణేష్ ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నటరాజ్, విద్యుత్ శాఖ అధికారుల, దాదాపు 600 మంది ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## జగన్, మిథున్‌రెడ్డిలను కలిసిన మడకశిర వైకాపా నాయకులు

గుడిబండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



ఎంపి మిథున్‌రెడ్డితో బిహెచ్ రాయుడు, జడ్పిటిసి భూతరాజు

మండలానికి చెందిన జడ్పిటిసి భూతరాజు, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు బిహెచ్ రాయుడు, లాయర్ అశ్వత్‌నారాయణలు కలిసి వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, మడకశిర వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ పరిశీలకులు పోకుల అశోక్‌కుమార్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిహెచ్ రాయుడు మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను పార్టీ కార్యకర్తలను కాపాడుకునే విషయాలపై క్షుణ్ణంగా వైకాపా అధినేత జగన్, ఎంపి మిథున్‌రెడ్డి, పోకుల అశోక్ కుమార్‌లతో చర్చించామని అందుకు వారు సానుకూలంగా స్పందించి మడకశిర నియోజకవర్గంలో వైకాపా కార్యకర్తలకు అండగా ఉండాలని సూచించారని అన్నారు.

08ATP27_08ATP27.qxd 02-09-2024 PM 11:05 Page 1



## ఘనంగా మారెమ్మ గంగపూజ



మారెమ్మను ఊరేగిస్తున్న గ్రామస్థులు...

**రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో సోమవారం మారెమ్మను గంగపూజకు గ్రామస్థులు ఘనంగా తరలించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని గ్రామ వీధిలో ఊరేగించి గ్రామసమీపంలో ఉన్న మసీఅమ్మ కుంట దగ్గర ప్రవహిస్తున్న గంగా జలంలో అమ్మవారి విగ్రహాన్ని జలాభిషేకం నిర్వహించి తదనంతరం పూజారి శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. భక్తాదులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా భక్తాదులకు మల్లాపురం తాండ దేవదాస్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్ష్మణ్‌నాయక్, రమేష్‌నాయక్, మాజీసర్పంచ్ మాంతేష్ నాయక్, జంపా నాయక్, సేవ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన పేరు తొలగించడానికి నోచుకోని వైద్య సిబ్బంది....



అలాగే ఉన్న పేర్లు

**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** పదవీకాలం ముగిసన నోటీసు బోర్డులో మాత్రం పేరు తొలగించడానికి నోచుకోని వైద్య సిబ్బంది వివరాలు గుమ్మఘట్ట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.జయమ్మ జూన్ 30న పదవి విరమణ పొందినది నేటి వరకు పేరు తొలగించడానికి వైద్య సిబ్బంది నోచుకోవడం లేదు. ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు 24గంటలు ఉచిత వైద్య సేవలు అందించే వారే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రిలో ప్రసవాలు సంఖ్య పెంచాలని ఉన్నతాధికారులు ఆదేశించినప్పటికి ఏమాత్రం ఫలితం కనిపించడం లేదని, ఫలితాలు శూన్యం అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఉంటు అన్ని రకాల ఉచిత వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు...



జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న జనసేన నాయకులు...

**కణేకల్లు, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సీఎం కొణిదల పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు రాయదుర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ మంజునాథగౌడ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కణేకల్లు మరియు బొమ్మనహాళ్ మండలంలో పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి భారీ కేక్‌ను కట్‌చేసి ఒకరికొక్కరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. బోలనగుడ్డం టిడిపి, జనసేన ఇద్దరు సమీపంలో సచివాలయంలో పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## గుడిబండలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**గుడిబండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు డిఎల్ యంజారగౌడ్ ఆ ధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచు కరుణాకర్‌గౌడ్, డిఎల్ యంజారేగౌడ్ వైఎకాపా కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలోని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద ప్రజల ఆరోగ్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టి ఎంతో మంది పేదలకు ఉచితంగా వైద్య చికిత్సలు అందించిన ఘనత రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని అలాగే 108 వాహనాన్ని గ్రామాలకు విస్తరింపజేసి అత్యవసర పరిస్థితులలో వైద్యం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అలాగే గ్రామాలలో పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాధమ్మ, యువ నాయకుడు యువరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ రామచంద్ర, నటరాజ్, రామచంద్ర, నటరాజ్, ఇంద్ర, వైస్ సర్పంచు సోమశేఖర్, శ్యామున్నీ తదితర వైకాపా నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



మొక్కలు నాటుతున్న దృశ్యం

సమాజ సేవకై పాటుపడతామంటూ జనసేన పార్టీ సీనియర్ నాయకులు అరిగెల భాస్కర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు అరిగెల భాస్కర్ ఆధ్వర్యంలోపట్టణంలో మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించి, అనంతరంవృద్ధులకు, పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యూత్ నాయకులు కోలా నాగార్జున, చిలకల సుధాకర్, శ్రీరాములు రాజ్ ప్రకాష్, విజయ్, దేవా, రాజా, డిజైనర్ దాము, సోము, జగదీస్, లోక్‌నాథ్, బాబూ, శంకర్, పుల్లప్ప తదితరులు పాల్గొన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ బర్త్‌డే కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

## బడుగు, బలహీనవర్గాల నాయకుడు వైయస్ఆర్‌సిపి కన్వీనర్ కేశవరెడ్డి....

**కణేకల్లు, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీనవర్గాలప్రజల్లో నేటికీ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి బతికే ఉన్నాడని వైయస్ఆర్‌సిప టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా కణేకల్లు పట్టణంనందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కణేకల్లు క్రాస్ నందు మరియు అన్ని గ్రామాల్లో నూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, మాజీ జెడ్పిటిసిగనిగేరనాగిరెడ్డి, మారంపల్లి మారెన్న, గరుడచేడు రాజుగోపాల్‌రెడ్డి, కలేకుర్తి జయరాంరెడ్డి, కళేకుర్తి సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ ఫణింద్ర, గడ్, మాజీ మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మెన్ ఎంద్రకాయల వనరప్ప, రచ్చుమర్రి నాగరాజు, వైయస్ఆర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేషస్పందన

### -రాము ఆధ్వర్యంలో డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న నిమ్మకాయల రాము

**హిందూపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు వారధి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో జరిగిన ఈ శిబిరంలో దాదాపు 56 మంది రక్తదానం చేశారు. నిమ్మకాయల రాము కూడా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. తమ అభిమాన నేత పుట్టినరోజున పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు చేయడంపై పలువురు అభినందించారు. ఆపత్కాలంలో రక్తం అందించడం వల్ల ఎందరో ప్రాణాలను కాపాడిన వారవుతారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, చంద్రమోహన్‌యాదవ్, జనసేన మండల అధ్యక్షులు చక్రవర్తి, కౌన్సిలర్ రాఘవేంద్ర, హరి, కిషోర్, వినయ్, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



అన్నదానం చేస్తున్న సర్పంచ్ నాగరాజు

**మడకశిర సెప్టంబర్ 02 ప్రభాతవార్త;** మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఆయన అభిమానులు ఘనంగా జరుపుకొన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ 53వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన అభిమానులు బాణసంచాలు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లను అందిరికి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుమర్రి సర్పంచ్ నాగరాజు ముఖ్యఅతిథిగా, నరసింహప్ప, మారుతి మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు నాయకులు గ్రామస్తులు కూటమి సభ్యలు పాల్గొన్నారు.

## దివంగత నేత డా॥వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మరచిపోలేని మహా నాయకుడు

### -వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



డా॥వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైకాపా నాయకులు

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** దివంగత నేత డా॥వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి తన రాజకీయ జీవితంలో అందించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి సేవలు చిరస్మరణీయమని, అయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అజరామరమని వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకుడు ఉమామహేశ్వరనాయుడు పేర్కొన్నారు. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నిలువెత్తుత విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నపుడు జలయజ్ఞం పేరుతో చేపట్టిన ప్రాజెక్టులు నేటికీ సాగునీటి ప్రయోజనాలు అందిస్తున్నాయన్నారు. అనంతకరువు జిల్లాకు కియా పరిశ్రమ రావడానికి నాడు రాజశేఖర్‌రెడ్డి నిర్మించిన జీడిపల్లి రిజర్వాయరు కారణంగానే సాధ్యమైందన్నారు. రాయలసీమ జిల్లాలోని కరువుకు శాశ్విత కరువు పరిష్కారం కోసం హంద్రీ-నీవా ప్రాజెక్టులు ప్రాణం పోసిన వ్యూహకర్తంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మహిళా నాయకురాలు చందనా శివాజీ, కాంతమ్మ, తిరుమల వెంకటేశులు, గోపారం శ్రీనివాసులు, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు స్ఫూర్తి ఫౌండేషన్, ఘన సన్మానం



ఉత్తమ సేవా పురస్కార అవార్డు గ్రహీత వార్డన్ నాగరాజును సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** సాంఘిక సంక్షేమశాఖలో వార్డెన్‌గా పనిచేస్తూ విధి నిర్వహణలో విలువైన సేవలు అందించినందుకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం స్థానిక చల్లా కాంప్లెక్సులో స్ఫూర్తి ఫౌండేషన్ ఏర్పాటుచేసిన అభినందనసభలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎన్‌జిఒల సంఘం నాయకుడు కిశోర్‌కుమార్ అధ్యక్షత వహించగా, వివిధ ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించడంతో పాటు పలు సామాజిక, చైతన్య కార్యక్రమాల్లో విలక్షణమైన రీతిలో సేవలు అందించారన్నారు. కళాకారుడుగా కూడా సమాజహితం కోసం ఎనో న్న ప్రదర్శనలు ఇచ్చి అకట్టుకున్నారన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకునేలా సేవలను అందించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు నరసింహులు, విశ్రాంత అంగ్లోపన్యాసకులు మల్లికార్జున, పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగ ప్రసాద్, ఎంఇఒలు శ్రీధర్, తిప్పేస్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈశ్వరయ్య, మల్లికార్జున, అధ్యాపకులు అశోక్, చౌదరి, తిప్పేస్వామి, వెటర్నరీ మల్లికార్జున, బిఎస్ఎన్ఎల్ ఎస్‌డిఇ నారాయణ, మారుతి, రోజీలీ, తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖరునికి నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

### -వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నరసింహులు



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**గోరంట్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మీరు చేసిన సేవలను మేము మరువలేము అన్న అంటూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గం పాలసముద్రం నరసింహులు నేతృత్వంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా గోరంట్ల వద్ద వున్న గుమ్మయ్యగారిపల్లి కూడలిలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాలసముద్రం నరసింహులు, ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ టిడి బాబు, రాగిమాకులపల్లి నరసింహులు, సమాజ సేవకులు యూత్ కాంగ్రెస్ నాయకులు షర్ఫుద్దీన్, కాటేపల్లి మునికిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

## గుండెల నిండా అభిమానంతో..అభిమాన హీరో పవన్‌కళ్యాణ్ పేరుతో సేవలు

### -గోరంట్లలో ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### -రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ బోయ శేఖర్

**గోరంట్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



కేక్ కట్ చేస్తున్న సిఐ శేఖర్



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సిఐ

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గోరంట్ల మండల వ్యాప్తంగా ఊరూరా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గోరంట్లలోని ఎయిర్‌టెల్ టవర్ ఎదురుగా వున్న గోదాములో భారీ ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పవన్‌కళ్యాణ్ 56వ జన్మదినం సందర్భంగా 56 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి సిఐ బోయ శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, కార్యక్రమాల కమిటీ సభ్యులు పొగతోట వెంకటేష్, మండల అధ్యక్షులు సంతోష్, నియోజకవర్గం నాయకుడు అనిల్‌కుమార్, మండల నాయకులు రాఘవేంద్ర, శ్రీనివాసులు, నగేష్, వసీం, నాగేంద్ర, శ్రీరాములు, అనిల్, రమేష్‌బాబు, గోవిందప్ప, డల్లే నరేంద్ర, ఆటో రాజేష్, శీన, రాజు, వీర మహిళ కావేరి, బిజెపి నాయకులు రామావని, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### -పల్లకి మోసిన సిఐ శేఖర్..పట్టణంలో గ్రామోత్సవం

**గోరంట్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



శ్రీకృష్ణుని పల్లకి సేవలో పాల్గొన్న సిఐ శేఖర్, లక్ష్మీనరప్పయాదవ్

పట్టణంలోని చౌడేశ్వరిగుడి ఎదురుగా శ్రీకృష్ణాష్టమి పండుగ నాడు ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని విగ్రహాన్ని సోమవారం పట్టణంలో పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనరసప్పయాదవ్, స్థానిక సిఐ శేఖర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రభోదానంద యోగీశ్వరులు, ప్రభోదాసేవాసమితి, హిందూజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగిన ప్రత్యేక కార్యక్రమాలు అనంతరం సోమవారం గ్రామంలో పెద్దఎత్తున ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని పూజ మండపం వద్ద సోమవారం శ్రీకృష్ణునికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భగవద్గీతతో వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన పల్లకిలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని వుంచి గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. స్థానిక సిఐ శేఖర్ పల్లకి మోసి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాకు అమ్మేసిన స్థలంలో..మాకు తెలియకుండా రోడ్డు వేసేశారు ?

### -న్యాయం చేయాలని ఉపాధ్యాయులు ఎస్పికి ఫిర్యాదు

**గోరంట్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో ముగ్గురు ఉపాధ్యాయులు కమ్మ చలపతి అనే వ్యక్తి వద్ద ఇంటి స్థలం కొనుగోలు చేశామని, ఇందులో మాకు తెలియకుండా రోడ్డు వేసేశారని మాకు న్యాయం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం ఎస్పి కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వీరు ఫిర్యాదు చేశారు. గోరంట్ల గ్రామంలో నివాసం వుంటున్న ఉపాధ్యాయులు పి.మురళి, రంగారెడ్డి, ఎం.శ్రీనివాసులు ముగ్గురు కలిసి 17 సెంట్లను 2011ఓ ఇంటి స్థలాల కోసం భూ యజమాని పొలంలో కొనుగోలు చేశామని 2022లో మేము గ్రామంలో లేని సమయంలో యజమాని నుండి మేము కొనుగోలు చేసిన 17 సెంట్ల స్థలంలో తారు రోడ్డు వేశారు. ఈ విషయాన్ని గ్రహించిన మేము మాకు స్థలాన్ని అమ్మిన అతని వద్దకు వెళ్లి అడుగగా రోడ్డుకు పోయిన స్థలాన్ని మీకు వేరే చోట ఇస్తానని నమ్మబలికారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా స్థలం చూపించకపోవడం ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఎస్పికి విన్నవించారు. ఎస్పి స్పందించి గోరంట్ల స్టేషన్‌కు సమాచారం అందించి అక్కడ కలవాలని సూచించారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు




కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ క ళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుని అందరికీ మిఠాయిలను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల దేవరాయలు స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాజగోపాల్

### - స్వాగతం పలికిన పరిటాల సిద్దార్థ

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



స్వామిని దర్శించుకుంటున్న దృశ్యం

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, రాజగోపాల్ వెంకటాపురం తిరుమల దేవరాయలు వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అక్కడకు ముందుగా వచ్చిన పరిటాల సిద్దార్థ స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి శాలువతో సన్మానించారు. ఎమ్మెల్యేతోపాటు కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ల వెంకటేషులు, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్, మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, శర్మస్, అమిలినేని లక్ష్మినారాయణ, పాలబండ్ల శ్రీ రాములు, కంబదూరు శ్రీరాములు, సునీల్, రామ్మోహన్, వన్నూరుస్వామి, మల్లికార్జున, సురేంద్ర, నరసాపురం, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**లేపాక్షి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



లేపాక్షిలో కేక్ కట్ చేస్తున్న జనసేన నాయకులు

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం జనసేన మండల కన్వీనర్ బాలాజీ, మండల నాయకులు లోకేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా స్థానిక నీలం సంజీవరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో పట్టణాధ్యక్షులు కొల్లకుంటశేఖర్, హిందూపురం నాయకుల ప్రభుదాస్, శేఖర్, కన్నా, కొల్లకుంట మారుతి, జౌళినాథ్, లేపాక్షి మండల జనసేన నాయకులు నరేష్‌బాబు, అనిల్, నరేష్, నటరాజ్, మల్లికార్జున, గణేష్, పవన్, గోపి, చంద్రశేఖర్, మనోజ్, సురేష్, బాబు, సూరి, బిజెవైఎం జిల్లా కార్యవర్గసభ్యులు సాయికుమార్, ప్రసాద్, పాల్గొన్నారు.

## కార్యకర్తలు మనోధైర్యంతో ఉండండి

### - వైయస్ఆర్ వర్ధంతి సభలో మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్ నారాయణ...



వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్‌నారాయణ

**పెనుకొండ, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:** వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, నాయకులు మనోధైర్యంతో ఉండాలని మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో ఆయన స్వగృహంలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 15వవర్ధంతిసభలో ఆయనమాట్లాడారు. వైయస్ఆర్‌సిపి పరాజయంపాలైన తదనంతరం ఎన్డీఏకూటమి నాయకులు వైయస్ఆర్‌సిపికార్యకర్తలు, నాయకులపై పలుదౌర్జన్యపనులు, దాడులకు పాల్పడుతున్నారన్నారు. తాను అన్ని వేళలా కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. తిరిగి వైయస్ జగన్ నేతృత్వంలో వైయస్ఆర్‌సిపి అధికారంలోకి వస్తుందని జోష్యం చెప్పారు. సభలో వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభలో మున్సిపల్ ఛైర్మెన్ ఉమర్‌ఫరూక్, కౌన్సిలర్లు సద్దాం, బాస్కర్ నాయక్, రామాంజినేయులు, వైయస్ఆర్‌సిపి నాయకులు రామ్మోహన్‌రెడ్డి, వెంకటరత్నం, వెంకటరామిరెడ్డి, నాగులూరు బాబు, శంకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామాంజినేయులు పాల్గొన్నారు.

## హిజ్రా మెడలోని 8 తులాల బంగారు గొలుసు లాక్కెళ్లిన హిజ్రాలు

### -కారులో వచ్చి మాట్లాడాలని పిలిచి గొలుసు లాక్కొని పరార్

### -బాధిత హిజ్రా పిర్యాదుతో రంగంలోకి దిగిన ఉరవకొండ పోలీసులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** పట్టణంలోని క్లాక్‌టవర్ కూడళిలోగల నూర్జహాన్ స్వీట్స్, బేకరీలో పనిచేస్తున్న కూడేరు మండలం శివరాంపేట గ్రామానికి చెందిన పల్లవి అనే హిజ్రా మెడలోని 8 తులాల బంగారు గొలుసును కారులో వచ్చి కొందరు హి జ్రాలు లాక్కెళ్లిన ఘటన సోమవారం రాత్రి 9 గంటల సమయంలో చోటు చేసుకుంది. బాధిత హిజ్రా పల్లవి తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...తాను బేకరిలోవున్న సమయంలో కారులో వచ్చిన అనంతపురం ఉరవకొండ చుట్టుప్రక్కల గ్రామానికి చెందిన హి జ్రాలు నలుగురు బేకరి ముందు కారు ఆపి తననురమ్మని పిలవడంతో తెలిసినవారని వెళ్లిపలుకరించి మాట్లాడుతుండగా తన మెడలోని బంగారు గొలుసును లాక్కొని తాను తేరుకునేలోగా కత్తులు చూపించి పొడుస్తామని బెదిరించగా తాను వెనక్కు తిరిగి బేకరి యజమానికి పిలిచేందుకు ప్రయత్నిస్తుండగానే అక్కడి నుండి పరారయ్యారన్నారు. బంగారు గొలుసు విలువ 7 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. కాగా బాధిత హిజ్రా పిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు గొలుసు లాక్కెళ్లిన హిజ్రాల గూర్చి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇచ్చి అనంతపురానికి బయలుదేరి వెళ్లినట్లు తెలుస్తోంది.

